<u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.06-09-2021 సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 04-09-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

1/49- ది.07-08-2021న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/50- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **NTR** సెల్లార్ & **NTR-AMC** మధ్య రోడ్ కు ఒక ప్రక్క గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు యిచ్చుటకుగాను ది.**10-06-2021**న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.**29-06-2021**న సాయంత్రం గం.**4.00** లకు ఎస్టేట్ ఆఫీసరు గారి ఆధ్వర్యములో టెండరు కమిటీ సభ్యుల సమక్షములో వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండర్లు నందు పాటదారులు కోట్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

వ. నెం.	టెండరుదారుని పేరు (సర్వశ్రీ)	ఆఫీసు వారు నిర్ణయించిన కనీస అప్ సెట్ విలువ రూ.	బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ.	సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ.	చెల్లించిన EMD మొత్తము రూ.
1	కె. సాంబశివరావు	46,62,003/-	--	46,62,004/-	11,65,501/-
2	M/s. హోమ్ లైఫ్ సర్వీసెస్	46,62,003/-	60,10,000/-	47,87,877/-	11,65,501/-
3	గుడిశేవ శివరామ్	46,62,003/-	60,15,000/-	50,11,999/-	11,66,000/-

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము శ్రీ గుడిశేవ శివరామ్ గారు రూ.**60,15,000/-**లు కోట్ చేసినందున హెచ్చు పాటదారునిగా గుర్తించడమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో **25%** అనగా రూ.**11,66,000/-**లు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు.

మిగిలిన లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి టెండరు నిబంధనల ప్రకారము చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109915/2021 – E.No.889899)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.36, తేది.07-08-2021 నందు వాయిదా వేయడమైనది.)

3/51- స్థాయి సంఘం వారి తీర్మానం నెం.14/2020-2021, తేది.28-06-2021 ను చదవడమైనది. విజయవాడ నగర పాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న ఆయుర్వేదిక్ మరియు యునానీ ఆసుపత్రుల యందు పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు 11 మంది యొక్క సేవలు మరియొక సంవత్సరము పాటు అనగా ది.1-4-2021 నుండి 31-3-2022 వరకు పొడిగించుటకు గాను సదరు అంశమును స్థాయి సంఘం వారి ముందుంచగా, స్థాయి సంఘం వారి తీర్మానం నెం.14/2020-2021, తేది.28-06-2021 నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో దుర్గాపురం, విద్యాధరపురం, అజిత్ సింగ్ నగర్, క్రొత్తపేట, హనుమాన్ పేట, సీతన్నపేట, రాజరాజేశ్వరి పేట, లబ్బీపేట, కృష్ణ లంక, రాజీవ్ నగర్ మరియు లంబాడి పేట మున్నగు ఏరియాలలో ఆయుర్వేదిక్ ఆసుపత్రులు కలవు. సదరు ఆసుపత్రుల యందు ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించడం జరుగుచున్నది. సదరు ఆసుపత్రుల యందు డాక్టర్లు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయడం జరుగుచున్నది. నగర ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించుటకు గాను, సదరు కాంట్రాక్టు డాక్టర్లు యొక్క సేవలు అత్యవసరమైనందున ప్రతి సంవత్సరము స్థాయి సంఘం వారి అనుమతితో కాంట్రాక్టు కాల పరిమితిని పొడిగించడం జరుగుచున్నది.

స్థాయి సంఘం వారి తీర్మానము నెం.27, తేది.15.6.2020 ప్రకారము సదరు 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్ల యొక్క ఒక సంవత్సరము కాల పరిమితి ది.31.3.2021 నాటికి ముగిసి యున్నది. ది.1-4-2021 నుండి 31.3.2022 వరకు మరియొక సంవత్సరము పాటు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించవలసియున్నది.

విజయవాడ నగర పాలక సంస్థకు ఎన్నికలు మరియు కోవిడ్-19, 2వ వేవ్ కారణంగా సదరు కాల పరిమితి ది.1-4-2021 నుండి పొడిగించియుండలేదు మరియు వారికి వేతనములు 4/2021 నుండి 6/2021 వరకు 3 నెలలుకు గాను రూ.12,24,300/- చెల్లించడం జరిగినది.

కావున, ప్రస్తుతము పనిచేయుచున్న 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్ల యొక్క సర్వీసులను మరియొక సంవత్సరము పాటు అనగా ది.1-4-2021 నుండి ది.31-3-2022 వరకు పొడిగించుటకు గాను మరియు వేతనముల క్రింద అవసరమగు వ్యయం రూ.48,97,200/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు మెడికల్

సిబ్బంది వేతనము క్రింద చూపబడిన మొత్తము రూ.1,00,00,000 (210-10-11) కోటి రూపాయల నుండి చెల్లించుటకుగాను మరియు 4/21 నుండి 6/21 వరకు వేతనములు చెల్లించుట జరిగినది. కావున, సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్దీకరించవలసినదిగా స్థాయి సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్1-157960/2016)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.41, తేది.07-08-2021 నందు వాయిదా వేయడమైనది.)

4/52- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు నెంబరు.8, అస్సెస్స్ మెంట్ నెం. 107335869 గల ఆస్థి M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ స్థలమునకు పన్ను విధించినందున ఫీజు వసూలు చేసెడివారమనియు, ది.01-11-2019 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయుటలేదనియు, సదరు ఆస్థి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను మినహాయింపు చేయవలసినదిగా అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సదరు ఆస్తినకు పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్నును రూ.2,32,026/- లను మినహాయించుటకు, మరియు భవిష్యత్తులో నిబంధనను ఉల్లంఘించి పార్కింగ్ ఫీజు వసూళ్ళు చేసినట్లు కనుగొనిన యెడల రెండింతల ఆస్థి పన్నును అపరాధ రుసుముగా విధించు రీతిన స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020 నందు ఆమోదించినారు. సదరు తీర్మానము ప్రకారము M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి ది.24.02.2020 న ఎండార్స్మెంట్ యివ్వటమైనది.

M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వార్డు నెంబరు.8, Assessment No.1073135869 గల ఆస్థికి ఉచిత పార్కింగ్ సౌకర్యము కల్పించుచున్నందున సదరు పార్కింగ్ ప్రదేశమునకు పన్ను రూ.2,32,026/- లను వారి యొక్క పన్ను మొత్తము నికర పన్ను రూ.13,56,997/-ల నుండి మినహాయించుటకు రెవిన్యూ Modules నందు మార్పు చేయవలసినదిగా కోరుతూ Director of Municipal Administraton వారికి లేఖ పంపగా మునిసిపల్ చట్టము నందు పార్కింగ్ ఫీజు మినహాయించుటకు ఏ విధమైన నియమము లేదని వారి లేఖ నెంబర్ Lr. Roc No.14034/158/2021 – K Section, Dt. 08.06.2021 నందు తెలియచేసియున్నారు.

కనుక స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020 ను సవరించుటకు, మరియు ది.24.02.2020 నాటి ఈ కార్యాలయము ఎండార్స్మెంట్ రద్దు పరుచుటకును, మరియు సదరు విషయము M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి తెలియపరుచుటకు స్థాయి సంఘము ఆమోదము కొరకు వారి ముందుంచిన తీర్మానమును చదవటమైనది.

(Rc.A12-138103/2019)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.45, తేది.07-08-2021 నందు వాయిదా వేయడమైనది.)

5/53- విజయవాడ నగరపాలక సంస్థ, PRO ద్వారా అమలు చేయబడుచున్న ప్రభుత్వ సంక్షేమ పథకములు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను కో-ఆర్డినేట్ చేసుకొనుచూ, మీడియా ద్వారా ప్రజలకు సవివరముగా, చేరవేయవలసియున్నది. అందుకుగాను,

విజయవాడ నగరపాలక సంస్థ, PRO సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పనిచేయుటకుగానూ, గౌరవ మేయర్ గారి అనుమతితో ఈ దిగువ తెలిపిన అర్హతలు కలిగిన ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

అర్హతలు: 1) జర్నలిజం డిప్లొమా కలిగి యుండవలెను.

2) ఒక లక్ష అంత కంటే ఎక్కువ సర్క్యులేషన్ కలిగిన దినపత్రిక (ప్రింట్ మీడియా) నందు మూడు సంవత్సరములు పనిచేసిన అనుభవము కలిగి ఉండవలెను.

3) టి.వి. ఛానల్స్ (ఎలక్ట్రానిక్స్ మీడియా) నందు ఒక సంవత్సరం పనిచేసిన అనుభవము కలిగి ఉండవలెను.

4) అభ్యర్థి వయస్సు 25 నుండి 45 సంవత్సరముల లోపు ఉండవలెను.

పై అర్హతలు ప్రకారము 10 మంది దరఖాస్తు చేసుకొనగా, వారిలో శ్రీ బొమ్మల శ్రీనివాసు గారు సెలెక్షన్ కమిటీ (ACG, EOA and DCR) వారు అభ్యర్థుల ప్రతిభలను పరిగణన లోనికి తీసుకొని, శ్రీ బొమ్మల శ్రీనివాసు గారిని ఎంపిక చేసినారు.

అందుపై, శ్రీ బొమ్మల శ్రీనివాసు గారిని గౌరవ వేతనము క్రింద నెలకు రూ.40,000/- (రూ.30,000/- జీతము+కన్వేయన్సు అలవెన్సు రూ.10,000/-) చొప్పున చెల్లించుటకు అనుమతిస్తూ, ఆరు నెలల కాంట్రాక్టు కాలపరిమితిపై పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (PRO) గా నియమిస్తూ, ది.17-05-2021న ఉత్తర్వులు జారీ చేయడమైనది. మరియు తదుపరి కాలపరిమితి వారి పెర్ఫార్మెన్స్ ఆధారంగా పొడిగించబడునని తెలియజేయడమైనది.

పై విషయమును ప్రభుత్వం వారికి కూడా ఆఫీసు వారు తీసుకొనిన చర్యను ర్యాటిఫికేషన్ చేయుటకు ది.01-06-2021న లేఖ ద్వారా తెలియజేయడమైనది.

కావున, శ్రీ బొమ్మల శ్రీనివాసు గారిని పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా ప్రభుత్వ ఆదేశములకు లోబడి నియమించిన విషయమును ర్యాటిపై చేయుటకు మరియు సదరు గౌరవ వేతనమును నగరపాలక సంస్థ VMC జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-149354/09 E.No.-115315)

6/54- విజయవాడ నగరపాలక సంస్థ లోని 21A వార్డు నందలి అసెస్మెంటు నెం.180915 (old), CDMA No.1073086937 శ్రీ పి.హనుమంత రావు పేరున గల ఆస్థికి ది.01-10-2015 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.23,406/- నుండి రూ.35,876/-లకు (యూజర్ ఛార్జీలతో కలిపి) ఆస్థి పన్ను 2015 కాంప్రహెన్సివ్ సర్వే నందు పెంచుట జరిగినది. సదరు పెంపుదలపై ఆస్థి యజమాని కోర్టు నందు CMA No.11/2017, dt.09-06-2017 కేసును వేయగా గౌరవ కోర్టు వారు ది.01-11-2019వ తేదీన సదరు కేసును అనుమతిస్తూ నగరపాలక సంస్థ వారిచే పెంపుదల చేయబడిన డిమాండ్ నోటీసును కొట్టివేస్తూ మరియు ఆస్థి పన్ను రివైజ్ చేయు వరకు పాత పన్ను చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

CMA No.11/2017 లోని గౌవర కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఆస్థిపన్నును ది.01-10-2015 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.23,406/-లు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

కావున గౌరవ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఆస్థిపన్నును ఈ క్రింది పట్టికలో పేర్కొనిన విధముగా సరి చేయుటకు ప్రతిపాదించటమైనది.

వ. నెం.	అర్ధ సంవత్సరము	అర్ధ సవత్సరమునకు పాత పన్ను	అర్ధ సవత్సరమునకు పెంచిన పన్ను	CMA 11/2017 లోని కోర్టు ఉత్తర్వుల ప్రకారం చెల్లించవలసిన పన్ను
1	1-10-2015	23,406	35,876	23,406

కావున CMA No.11/2017 లోని కోర్టు ఉత్తర్వుల ననుసరించి ది.01-10-2015 నుండి ఆస్థిపన్నును అర్ధ సంవత్సరమునకు రూ.23,406/-లుగా యూజర్ ఛార్జీలతో కలిపి సరి చేయుటకు మరియు ది.31-03-2022 మాసము నాటికి అధిక డిమాండ్ వలన ది.01-10-2015 నుండి వచ్చిన వడ్డీని write off చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(A7-120971/2017)

7/55- **విజయవాడ** నగరము నందు గాంధీ హిల్ ప్రాంతము మరియు అందుగల ప్లానిటోరియం, గాంధీ స్తూపం, టాయ్ ట్రెన్, లైట్ అండ్ సౌండ్, టెలిస్కోప్ అబ్జర్వేటరీ, గాంధీ మ్యూజియం, అవుట్ డోర్ సైన్స్ పార్క్, నక్షత్ర వనం, ఔషధ వనం, సుందరీకరణ మరియు ఇతర సదుపాయములు అభివృద్ధి చేయుట కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు MoU ద్వారా అప్పగించుటకు గాంధీ హిల్ ఫౌండేషను కమిటీ ది.30.01.2020న జిల్లా కలెక్టర్ క్యాంపు ఆఫీసు, విజయవాడ నందు తీర్మానం జరిగినది మరియు గాంధీ హిల్ ను తీసుకొనుటకు మరియు అభివృద్ధి పనులు చేయుటకు కౌన్సిల్ వారు ఆమోదించిన తీర్మానము నెం.122, ది.12.02.2020 ను ఆమోదించుట జరిగినది.

ప్రస్తుతము గాంధీ హిల్ నందు గల ప్లానిటోరియం, గాంధీ స్థూపం, టాయ్ ట్రెన్, లైట్ అండ్ సౌండ్, టెలిస్కోప్ అబ్జర్వేటరీ, గాంధీ మ్యూజియం, అవుట్ డోర్ సైన్స్ పార్క్, నక్షత్ర వనం, ఔషధ వనములను సందర్శించుటచే వచ్చు ఆదాయము విజయవాడ నగరపాలక సంస్థకు రాబడిగా ఉన్నందున, అక్కడ పని చేయు సిబ్బంది జీతములు చెల్లించుటకు ది.30.06.2021తో ముగిసినది కావున ది.01.07.2021 నుండి ది.30.06.2022 ఒక్క సంవత్సర కాలానికి జీతములు చెల్లించుటకుగాను అంచనా తయారు చేయగా రూ.9,62,000/-లు అగును మరియు ఈ ఖర్చును నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-111078/2021)

8/56- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన భవానీపురం లారీస్టాండ్ ప్రదేశము నందు 6 చక్రముల వాహనములు మరియు 10 చక్రముల వాహనములకు పార్కింగ్ ఫీజు వసూలు చేయుటకుగాను గతములో అనగా స్థాయీ సంఘ తీర్మానము నెం.76, ది.24-11-2010 ప్రకారము 6 చక్రముల వాహనములకు రూ.75/-లు, 10 చక్రముల వాహనములకు రూ.100/-లు చొప్పున వసూలు చేసియున్నారు. తదుపరి ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ పూర్తి అయిన పిదప సదరు వసూళ్లు నిలిపివేసినారు. ప్రస్తుతము సదరు లారీస్టాండ్ నందు ప్రతిరోజు సుమారుగా 50 నుండి 75 వాహనములు పార్కింగ్ చేయుచున్నారు. వారి నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేసినచో నగరపాలక సంస్థకు ఆదాయము సమకూరుతుంది. మరియు సదరు పార్కింగ్ ఫీజులను ఈ క్రింది పట్టికలో తెలిపిన ప్రకారము పెంచవచ్చును.

వ. సంఖ్య	వివరము	2010 నాటి రేటు రూ.	ప్రస్తుతము ప్రతిపాదించిన రేటు రూ.
1	6 చక్రముల వాహనములు	75/-	150/-
2	10 చక్రముల వాహనములు	100/-	175/-

పై పట్టిక నందు ప్రతిపాదించిన రేట్లు ప్రకారము నగరపాలక సంస్థ సిబ్బందిచే వసూలు చేయుటకుగాను మరియు సదరు లారీస్టాండ్ ప్రవేశ ద్వారము నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-I గారిచే బ్రూమ్ బారియర్ ఏర్పాటు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-112450/2021 – E.No.897559)

9/57- విజయవాడ నగరపాలక సంస్థకు ఆస్థి పన్ను వసూలు ముఖ్య ఆర్థిక వనరు. విజయవాడ నగరపాలక సంస్థ వారు అసెస్మెంట్ నెం.1073165869నకు ది.01-04-2011 నుండి ఆస్థి పన్ను రూ.2450.13 నుండి రూ.5541.00లు పెంచి యున్నారు. సదరు పెంపుదలకు సంబంధించి అసెస్సీదారుడు విజయవాడ నందలి కోర్టు యందు పన్ను పెంపుదలను విభేదిస్తూ వ్యాజ్యము నెం.4/2012 దాఖలు చేయబడిన నేపధ్యములో సదరు అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించి పన్ను వసూళ్ళు నిలిచిపోయినవి. సదరు వ్యాజ్యము నెం.4/2012 నందు గౌరవ హైకోర్టు వారు సదరు అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరము నుండి పాత పన్నును రూ.2450.13 లు అమలు చేయవలసినదిగా ది.25-04-2013న తమ ఉత్తర్వుల నందు పేర్కొనినారు.

2) 2018వ సంవత్సరము నందు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్థి పన్నులకు సంబంధించిన డేటా మొత్తము CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించి ఆస్థి పన్ను అర్ధ సంవత్సరమునకు రూ.2450.13 లు CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు ది.01-04-2011 నుండి అనుసంధానము కాబడియుండలేదు.

3) ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా సదరు అసెస్మెంట్ నెం.1073165869 నకు సంబంధించిన ఆస్థి పన్ను డిమాండును కోర్టు ఉత్తర్వుల ప్రకారం సరిచేసి అపరాధ రుసుమును write off చేయుటకు గాను ప్రతి పాదించటమైనది.

క్రమ సంఖ్య	కాల వ్యవధి	పెంపుదల చేయబడిన పన్ను	కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను	అపరాధ రుసుము
1	2011-2012-1	5,541	2,450.13	0
2	2011-2012-2	5,541	2,450.13	0
3	2012-2013-1	5,541	2,450.13	0
4	2012-2013-2	5,541	2,450.13	0
5	2013-2014-1	5,541	2,450.13	220
6	2013-2014-2	5,541	2,450.13	7,340
7	2014-2015-1	5,541	2,450.13	6,563
8	2014-2015-2	5,541	2,450.13	6,008
9	2015-2016-1	5,541	2,450.13	5,453
10	2015-2016-2	5,541	2,450.13	4,787
11	2016-2017-1	5,541	2,450.13	4,216
12	2016-2017-2	5,541	2,450.13	3,550
13	2017-2018-1	5,541	2,450.13	5,484
14	2017-2018-2	5,541	2,450.13	5,040
15	2018-2019-1	5,541	2,450.13	4,320
16	2018-2019-2	5,541	2,450.13	3,600
17	2019-2020-1	5,541	2,450.13	2,880
18	2019-2020-2	5,541	2,450.13	2,160
19	2020-2021-1	5,541	2,450.13	1,320
21	2020-2021-2	5,541	2,450.13	720
21	2021-2022-1	5,541	2,450.13	0
22	2021-2022-2	5,541	2,450.13	0
మొత్తము				**63,661**

4) కావున వ్యాజ్యము నెం.4/2012 కోర్టు ఉత్తర్వుల ప్రకారము అసెస్మెంట్ నెం.1073165869 నకు సంబంధించిన ఆస్థి పన్ను రూ.2450.13, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుము రూ.63661.00 లను APM కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము write off చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.A2-154856/2011)

10/58- విజయవాడ నగరపాలక సంస్థకు ఆస్థి పన్నువసూళ్ళు ముఖ్య ఆర్థిక వనరు. అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించి హైదరాబాద్ (హైకోర్టు) నందలి కోర్టు యందు పన్ను విధింపును విభేదిస్తూ వ్యాజ్యము నెం.37/2013 మరియు 14/2013 లుగా దాఖలు చేయబడిన నేపధ్యములో సదరు ఆస్థులకు సంబంధించి పన్ను వసూళ్ళు నిలిచిపోయినవి. అందుపై 2015 సంవత్సరము నందు గౌరవ హైకోర్టు వారు సదరు కేసును పరిష్కరించుటకుగాను "మీడియేషన్ కమిటి" ఏర్పాటు చేసియున్నారు. అందుపై సదరు అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించి ఆస్థి యజమాని "మీడియేషన్ కమిటి" ముందు హాజరై, సదరు అసెస్మెంట్ నెం.1073024415నకు అర్ధ సంవత్సరమునకు రూ.32,500/-, ది.01-04-2011 నుండి చెల్లించుటకు అంగీకరించి యున్నారు. అటులనే అసెస్మెంట్ నెం.1073024416 నకు అర్ధ సంవత్సరమునకు రూ.35,000/-, ది.01-04-2011నుండి చెల్లించుటకు అంగీకరించి యున్నారు. సదరు అసెస్సీదారుని యొక్క అంగీకారము ననుసరించి గౌరవ హైకోర్టు వారు ఈ దిగువ తెలిపిన విధముగా ఉత్తర్వులను జారీ చేసి యున్నారు.

వ. సెం.	అసెస్మెంట్ సెం.	అసెస్సీదారుని పేరు	ప్రస్తుత పన్ను	కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము సరి చేయవలసినది	అమలు లోకి రావలసినది	అపరాధ రుసుము
1	60101 (పాత) 1073024415	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్	33,891	32,500	01-04-2011	2,88,036/-
2	60102 (పాత) 1073024416	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్	36,597	35,000	01-04-2011	46,848/-

2) విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్థి పన్నులకు సంబంధించిన డేటా మొత్తము 2018వ సంవత్సరము నందు CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.1073024415 సంబంధించి ఆస్తిపన్ను అర్ధ సంవత్సరమునకు రూ.32,500/- మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించి ఆస్తిపన్ను అర్ధ సంవత్సరమునకు రూ.35,000/- CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు ది.01-04-2011 నుండి అనుసంధానము కాబడియుండలేదు.

3) ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా సదరు అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించిన ఆస్థి పన్ను డిమాండును సరిచేసి అపరాధ రుసుమును రైట్ ఆఫ్ చేయుటకు గాను ప్రతిపాదించటమైనది.

క్రమ సంఖ్య	కాల వ్యవధి	అసెస్మెంట్ నెం.1073024415			అసెస్మెంట్ నెం.1073024416		
		పాత పన్ను	కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను	అపరాధ రుసుము	పాత పన్ను	కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను	అపరాధ రుసుము
1	2011-2012-1	33,891	32,500	0	36,597	35,000	0
2	2011-2012-2	33,891	32,500	0	36,597	35,000	0
3	2012-2013-1	33,891	32,500	0	36,597	35,000	0
4	2012-2013-2	33,891	32,500	0	36,597	35,000	0
5	2013-2014-1	33,891	32,500	0	36,597	35,000	0
6	2013-2014-2	33,891	32,500	0	36,597	35,000	0
7	2014-2015-1	33,891	32,500	0	36,597	35,000	0
8	2014-2015-2	33,891	32,500	0	36,597	35,000	0
9	2015-2016-1	33,891	32,500	17,982	36,597	35,000	0
10	2015-2016-2	33,891	32,500	43,872	36,597	35,000	0
11	2016-2017-1	33,891	32,500	39,858	36,597	35,000	0
12	2016-2017-2	33,891	32,500	35,844	36,597	35,000	0
13	2017-2018-1	33,891	32,500	31,830	36,597	35,000	0
14	2017-2018-2	33,891	32,500	29,154	36,597	35,000	0
15	2018-2019-1	33,891	32,500	25,086	36,597	35,000	0
16	2018-2019-2	33,891	32,500	21,018	36,597	35,000	0
17	2019-2020-1	33,891	32,500	16,950	36,597	35,000	18,300
18	2019-2020-2	33,891	32,500	12,882	36,597	35,000	13,908
19	2020-2021-1	33,891	32,500	8,136	36,597	35,000	8,784
20	2020-2021-2	33,891	32,500	4,746	36,597	35,000	5,124
21	2021-2022-1	33,891	32,500	678	36,597	35,000	732
22	2021-2022-2	33,891	32,500	0	36,597	35,000	0
మొత్తము వడ్డీ:				**2,88,036**			**46,848**

4) కావున వ్యాజ్యము నెం.37/2013 మరియు 14/2013 గల కోర్టు ఉత్తర్వుల ప్రకారము అసెస్మెంట్ నెం.1073024415నకు సంబంధించిన ఆస్థి పన్ను రూ.32,500/-, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుమును రూ.2,88,036/- మరియు అసెస్మెంట్ నెం.1073024416నకు సంబంధించిన ఆస్థి పన్ను రూ.35,000/-, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుమును రూ.46,848/- write off చేయుటకు వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.A2-137731/2011)

11/59- విజయవాడ నగరపాలక సంస్థ నందలి వార్డు నెం.31 నందలి అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (కొత్తది) ERP No.1073011705 గల ఆస్థి కరస్పాండెంట్, టేనర్ మోరియల్ స్కూలు, వారి పేరుతో కలదనియూ, సదరు ఆస్థి మొత్తమును మోరియల్ స్కూల్ కొరకు మాత్రమే ఉపయోగించుచున్నామని మరియు ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా పేద పిల్లలకు విద్యను అందించుచున్నామనియూ, కావున ఆస్థి పన్ను నుండి జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

సదరు ఆస్థిని పరిశీలించగా పైన తెలిపిన అసెస్మెంట్ నెంబరు గల ఆస్థి టేనర్ మెమోరియల్ స్కూల్ వారి ఆధీనములో కలదు. సదరు ఆస్థి నేల & మొదటి అంతస్తులుగా కలవు. సదరు భవనము నందు స్కూల్ యొక్క కార్యాకలాపములు మాత్రమే నిర్వహించబడుచున్నవి మరియు ఎటువంటి వ్యాపార సంబంధిత కార్యాకలాపములు నిర్వహించుట లేదు.

గతములో అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (కొత్తది) మరియు ERP No.1073011705 నకు సంబంధించిన ఆస్థికి 01-04-98, 01-04-2001, 01-04-2007 మరియు 01-04-2011 సవంత్సరములకు HMC Act 202 (1) (bb) ప్రకారము ఆస్థి పన్ను నందు జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వటమైనది. మరియు సదరు స్కూలు యాజమాన్యము వారు 31-03-2011 వరకు ఆస్థి పన్ను చెల్లించియున్నారు.

2018వ సంవత్సరము నందు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్థి పన్నులకు సంబంధించిన డేటా మొత్తము CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (కొత్తది) ERP No.1073011705నకు సంబంధించిన ఆస్థి పన్ను నుండి జనరల్ టాక్స్ రూ.7083/- మినహాయింపు ఇచ్చి మిగిలిన సర్వీసు ఛార్జీలు రూ.9127/-లు 01-04-2011 నుండి సదరు అసెస్మెంట్ నకు CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు అనుసంధానము కాబడియుండలేదు.

ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా ఆస్థి పన్ను డిమాండును సరి చేసి write off చేయుటకుగాను ప్రతిపాదించడమైనది.

వరుస సంఖ్య	కాల వ్యవధి	పాత పన్ను	జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వగా మిగిలిన సర్వీసు ఛార్జీలు రూ.	అపరాధ రుసుము
1	2011-12/1	16,660/-	9,127/-	0
2	2011-12/2	16,660/-	9,127/-	25,709/-

3	2012-13/1	16,660/-	9,127/-	33,426/-
4	2012-13/2	16,660/-	9,127/-	31,806/-
5	2013-14/1	16,660/-	9,127/-	30,510/-
6	2013-14/2	16,660/-	9,127/-	28,566/-
7	2014-15/1	16,660/-	9,127/-	26,298/-
8	2014-15/2	16,660/-	9,127/-	24,678/-
9	2015-16/1	16,660/-	9,127/-	23,058/-
10	2015-16/2	16,660/-	9,127/-	21,114/-
11	2016-17/1	16,660/-	9,127/-	19,170/-
12	2016-17/2	16,660/-	9,127/-	17,226/-
13	2017-18/1	16,660/-	9,127/-	15,282/-
14	2017-18/2	16,660/-	9,127/-	13,986/-
15	2018-19/1	16,660/-	9,127/-	11,988/-
16	2018-19/2	16,660/-	9,127/-	9,990/-
17	2019-20/1	16,660/-	9,127/-	7,992/-
18	2019-20/2	16,660/-	9,127/-	5,994/-
19	2020-21/1	16,660/-	9,127/-	3,663/-
20	2020-21/2	16,660/-	9,127/-	1,998/-
21	2021-22/1	16,660/-	9,127/-	666/-
22	2021-22/2	16,660/-	9,127/-	0

కావున అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (కొత్తది) అపరాధ రుసుము రూ.3,65,774/-లు write off చేయుటకు గాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A3-28127/2007)

12/60- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ కు ఎదురుగా గల పద్మావతి ఘాట్ ఫుడ్ కోర్టు ప్రాంగణములో పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొనుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుదారుల ఎంపిక కొరకు టెండర్లు పిలుచుటకుగాను అప్ సెట్ విలువ నిర్ధారించుటకుగాను ఈ క్రింది పట్టిక నందు చూపిన విధముగా అనుమతి కోరడమైనది.

వ. సంఖ్య	పార్కింగ్ ప్రదేశము	విస్తీర్ణము చ.అ.లలో	సంవత్సర కాలమునకు అంచనా రాబడి రూ.	నిర్వహణ ఖర్చులు 20% రూ.	సంవత్సర కాలమునకు అప్ సెట్ విలువ రూ.
1	పద్మావతి ఘాట్ ముందు ప్రదేశము	6,950	6,99,600/-	1,39,920/-	5,60,000/-

పై పట్టిక నందు ప్రతిపాదించిన రూ.5,60,000/-లు ఒక సంవత్సర కాలమునకు విలువగా నిర్ధారించి సదరు పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొనుటకుగాను టెండర్లు పిలుచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-112806/2021 – E.No.898421)

13/61- స్థాయి సంఘము వారు తీర్మానము నెం.15/2020-2021, తేది.28-06-2021న చదవడమైనది.

విజయవాడ నగర పాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు రక్షణ కేంద్రములు:

1) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రామరాజ్యనగర్, 2) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రాజీవ్ నగర్, మరియు 3) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ కృష్ణలంక ఏరియాల నందు మూడు మెటర్నిటీ సెంటర్లలో వైద్యసేవలు అందించుటకుగాను 15 మంది వైద్య సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై నియమించి కొనసాగించుట జరుగుచున్నది. సదరు కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2021న ముగిసినందున వారి యొక్క సర్వీసులు అత్యవసరమైనందున తిరిగి ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు ఒక సంవత్సరము పాటు కాంట్రాక్టును పొడిగించుటకుగాను సదరు అంశమును స్థాయి సంఘము వారి ముందుంచగా, స్థాయి సంఘం వారి తీర్మానము నెం.15/2020-2021 తేది.28-06-2021 నందు 6 నెలల కాలమునకు అమోదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.269/2021-2022 తేది.17-04-2021 ప్రకారం విజయవాడ నగర పాలక సంస్థ యందు ఒక మగ మరియు ఒక ఆడ యం.బి.బి.యస్. డాక్టర్లను కాంట్రక్టు పద్ధతిపై నెలకు రూ.53,495/- గౌరవ వేతనముపై నియమించుటకు పత్రికా ప్రకటనను ఇవ్వగా డాక్టర్ మట్టా మౌనిక మరియు డాక్టర్ యార్లగడ్డ వెంకట దుర్గా మహేష్ గారు అప్లయి చేసికొనియున్నారు. డాక్టర్ మట్టా మౌనికకు మరియొక చోట ఉద్యోగం వచ్చినందున ఆమె విజయవాడ నగర పాలక సంస్థలో జాయిన్ అయ్యివుండలేదు మరియు డాక్టర్ యార్లగడ్డ వెంకట దుర్గా మహేష్, యం.బి.బి.యస్.గారు ది.07-07-2021 నుండి కృష్ణలంక మెటర్నిటీ సెంటర్ నందు పని చేయుచున్నారు.

సదరు 15 మంది పారా మెడికల్ సిబ్బంది మరియు యం.బి.బి.యస్. డాక్టర్ యొక్క సేవలు అత్యవసరం, ప్రస్తుతము కోవిడ్-19 3వ దశ, సీజనల్ వ్యాధులు, గర్భిణీల పరీక్షలు, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స చేయుచున్నందున వారి యొక్క సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక 6 నెలలు పాటు అనగా ది.01-10-2021 నుండి 31-03-2022 వరకు పొడిగించవలసియున్నది. సదరు 15 మంది వైద్య సిబ్బంది మరియు యం.బి.బి.యస్. డాక్టర్ నకు చెల్లించుచున్న వేతనముల వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

క్రమ సంఖ్య	హోదా	పని చేయుచున్న సిబ్బంది	ప్రతి నెల వారికి చెల్లించు చున్న వేతనము రూ.	6 నెలలకు అవసరమగు వ్యయం
1	వైద్యులు	1	27,000	27,000 X 1X6 = 1,62,000
2	డెంటల్ అసిస్టెంట్ సర్జన్	3	35,000	35,000 X 3 X 6 = 6,30,000

3	యం.బి.బి.యస్. డాక్టర్	1	53,495	53,495 X1X 9 = 4,81,455
4	స్టాఫ్ నర్సులు	3	25,000	25,000 X 3 X 6 = 4,50,000
5	హెల్త్ అసిస్టెంట్స్	2	15,000	15,000 X2 X 6 = 1,80,000
6	ల్యాబ్ టెక్నీషియన్	2	25,000	25,000X 2 X 6 = 3,00,000
7	ఆయాలు	1	15,000	15,000 X 1 X 6 = 90,000
8	ల్యాబ్ అటెండెంట్స్	3	20,000	20,000 X 3 X 6 = 3,60,000
మొత్తము		16		**రూ.26,53,455-00 లు**

కావున ప్రస్తుతము పని చేయుచున్న 15 మంది మెడికల్ సిబ్బంది మరియు 1 యం.బి.బి.యస్ డాక్టర్ యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని ది.01-10-2021 నుండి ది.31-03-2022 వరకు మరియొక 6 నెలలు పొడిగించుటకు మరియు వేతనములు చెల్లించుటకు 6 నెలలకు అగు వ్యయం రూ.26,53,455/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింద చూపబడిన రూ.1,00,00,000/- (ఒకకోటి రూపాయలు) (210-10-11) ప్రొవిజన్ నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 1-108726/2017)

14/62- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బంది చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములకు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

S.No.	Ward No.	Asst.No.	Name of Assessee	Tax Rs.
1	2	1073142183	యన్. శ్రీనివాస్	676
2	2A	1073201113	పి. పుల్లారావు	2436
3	8	1073133609	యం. శ్రీనివాస రావు	2032
4	8	1073133797	కె. ప్రసాద్ రావు	2216
5	2	1073147976	వై. శ్రీ రామ్ ప్రసాద్	1526
6	2A	1073205995	పి. జి. ప్రసాద్	2296
7	3	1073151647	బి. ఐసయ్య	1252
8	11	1073126258	జి. శ్రీనివాస రావు	560
9	8	1073194492	అర్. నరసింహ్ రావు	1178

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-118283/2020)

15/63- ది.07-08-2021 తేదిన గల స్థాయీ సంఘము తీర్మానము నెం.17/45 నందు M/s. లింగమనేని ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ వారికి చెందిన ఆస్థి యొక్క పార్కింగ్ స్థలముపై ERP Module నందు విధించబడిన పెనాల్టీ write off విషయమై ప్రతిపాదించగా అదనపు సమాచారము కొరకు వాయిదా వేయబడినది. అందుపై ఈ దిగువ సమాచారముతో స్థాయీ సంఘము వారి పరిశీలన నిమిత్తము తయారు చేయబడిన ప్రతిపాదన అమోదమునకు వుంచటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు నెంబరు.8, అస్సెస్మెంట్ నెం. 1073135869 గల M/s. Lingamaneni Estates & Projects Pvt.,Ltd. ఆస్థికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ నకు పార్కింగ్ స్థలముతో కలిపి రూ.13,56,997/- పన్ను విధించబడినది. ది.11-11-2019 తేదిన గల అర్జీ యందు M/s. Lingamaneni Estates & Projects Pvt.,Ltd సదరు కాంప్లెక్స్ నందు ది.01-11-2019 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయుటలేదనియు, సదరు ఆస్థి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను మినహాయింపు చేయవలసినదిగా అర్జీ కోరియున్నారు. సదరు అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన దరిమిలా సదరు ఆస్థి నందలి పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్నును రూ.2,32,026/- లను మినహాయించుటకు, మరియు భవిష్యత్తులో నిబంధనను ఉల్లంఘించి పార్కింగ్ ఫీజు వసూళ్ళు చేసినట్లు కనుగొనిన యెడల రెండింతల ఆస్థి పన్నును అపరాధ రుసుముగా విధించు నిబంధనతో పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్నును రూ.2,32,026/-లను

మినహాయించుటకు, స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020న ఆమోదించినారు.

అందుపై M/s.Lingamaneni Estates & Projects Pvt., Ltd., వారు ఉచిత పార్కింగ్ సౌకర్యము కల్పించుచున్నందున సదరు పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్ను రూ.2,32,026/- లను వారి యొక్క అర్ధ సంవత్సరము పన్ను మొత్తము రూ.13,56,997/-ల నుండి తగ్గించుటకుగాను రెవిన్యూ Modules నందు మార్పు చేయవలసినదిగా కోరుతూ Director of Municipal Administraton వారికి ది.20-03-2020వ తేదిన గల Rc.A12-138103/2019 లేఖను పంపగా, Director of Municipal Administraton వారి లేఖ నెం.Roc.No.14034/158/2021/K Sec. Dt.08-06-2021 గల లేఖ నందు మునిసిపల్ చట్టము నందు పార్కింగ్ ఫీజు మినహాయించుటకు నిబంధన లేదని తెలియచేసినందున ఈ ఆఫీసు ఎండార్సుమెంటు Rc.A12-138103/2019, dt.05-08-2021 ద్వారా పార్కింగ్ ప్రదేశమునకు పన్ను మినహాయింపు రద్దు చేయబడినదని M/s. Lingamaneni Estates & Projects Pvt.,Ltd., వారికి తెలియజేయడమైనది.

కావున, M/s. లింగమనేని ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ వారికి చెందిన కాంప్లెక్స్ నందలి పార్కింగ్ ప్రదేశమునకు స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020న యిచ్చిన పన్ను మినహాయింపు అర్ధ సంవత్సరము ఒక్కింటికి రూ.2,32,026/-లు రద్దు చేయుటకు మరియు ది.01-11-2019 నుండి 30-08-2021 వరకు పార్కింగ్ స్థలమునకు పన్ను రద్దు చేయుట వలన సదరు అసెస్మెంట్ పై రూ.2,04,183/-లు పెనాలిటి ERP Module నందు ఉత్పన్నమైనది. విజయవాడ నగరపాలక సంస్థకు వర్తించు హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము సెక్షన్ 281 ప్రకారము సదరు పెనాలిటి రూ.2,04,183/-లు write-off చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-138103/2019)

16/64- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తము 64 శానిటరీ డివిజన్లు కలవు. ప్రతి నిత్యము సదరు డివిజన్ల యందు ఉదయం మరియు సాయంత్రం యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించబడుచున్నవి. సదరు దోమల నివారణ కొరకు యం.ఎల్.ఆయిల్ అవసరమై యున్నది. మలేరియా స్టోర్స్ నందు కేవలం 600 లీటర్ల యం.ఎల్.ఆయిల్ మాత్రమే నిల్వయున్నది. సదరు నిల్వ కేవలం 10-09-2021 వరకు మాత్రమే సరిపడును. కావున అత్యవసరంగా 18,000 లీటర్లు యం.ఎల్. ఆయిల్ కొనుగోలు చేయుటకు కొటేషన్లు స్వీకరించగా, సదరు కొటేషన్ల యందు మెస్సర్స్ భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం వారు తక్కువ ధర నమోదు చేసియున్నారు. కంపారిటివ్ స్టేట్ మెంటు ఈ క్రింది విధముగా ఉన్నది.

వరుస నెం.	వివరము	అవసరమైన లీటర్లు	మెస్సర్స్ భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ వారు నమోదు చేసిన ధర లీటరునకు రూ.	మెస్సర్స్ రాజ శేఖర్ ఫరమ్ 10 C డీలర్ నమోదు చేసిన ధర లీటరునకు రూ.	మెస్సర్స్ నారాయణ ప్రసాద్ ఫరమ్ 10 C డీలర్ నమోదు చేసిన ధర లీటరునకు రూ.
1	యం.ఎల్. ఆయిల్	18,000 లీటర్లు	రూ.107.38పై అన్ని పన్నులతో కలుపుకొని	రూ.112.01పై అన్ని పన్నులతో కలుపుకొని	రూ.108.56పై అన్ని పన్నులతో కలుపుకొని

పైన తెలిపిన కంపారిటివ్ స్టేట్ మెంటు ప్రకారం మెస్సర్స్ భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం వారు మిగిలిన ఫరముల కన్నా తక్కువ ధర లీటరునకు రూ.107.38 పైసలు అన్ని పన్నులతో కలుపుకొని నమోదు చేసియున్నారు. సదరు యం.ఎల్.ఆయిల్ బహిరంగ మార్కెట్ల యందు దొరకదు. కేవలం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థల యందు మాత్రమే యం.ఎల్.ఆయిల్ దొరుకును.

కావున సదరు 18,000 లీటర్లు అత్యవసరమైనందున మరియు సదరు 18,000 లీటర్లు యం.ఎల్ ఆయిల్ మెస్సర్స్ భారత పెట్రోలియం లిమిటెడ్ విశాఖపట్నం వారి నుండి కొనుగోలు చేయుటకు గాను అందులకు అగు వ్యయం రూ.19,32,840/-లు (అక్షరాల పంతొమ్మిది లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే) మంజూరు చేయవలసినదిగా (18,000 లీటర్లు x రూ.107.38 పైసలు =19,32,840) మరియు సదరు మొత్తమును భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం వారికి అడ్వాన్సుగా చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 4-121975/2020)

17/65- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్స్ నందు నిర్మించిన షాపులలో ఇంకనూ లీజుకు ఇవ్వవలసిన 2 షాపులు (షాపు నెం. 9; 12 (SC)) కు ప్రభుత్వము వారు G.O.Ms.No.21 M.A.&U.D. (J2) Department, dt.18-01-2013 నందు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్మాణము చేయబడిన ఏరియా మరియు నిర్మాణమునకు అయిన ఖర్చు ప్రాతిపదికన లెక్కించగా గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ చ.అ.కు రూ.1,534.00 లుగా మరియు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించిన ప్రకారము సదరు కాంప్లెక్స్ ప్రాంతము నందు గల స్థలము విలువ నందు 10% గా గల మొత్తమును నిర్మాణము చేసిన ఏరియాకు లెక్కించగా అద్దె చ.అ.కు ఒక సం. నకు రూ.71/-లుగా వచ్చినందున సదరు రేట్ల ప్రకారము గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు అద్దె నిర్ణయిస్తూ (గుడ్ విల్ మరియు అద్దె లెక్కింపు పత్రములను జతచేయడమైనది Toc No.1000788) ప్రస్తుతము ఖాళీగా వున్న 2 షాపులకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N1-136204/2017 – E.No.198367)

18/66- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న మాకినేని బసవపున్నయ్య స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ ఆలయాల నాయీ బ్రాహ్మణ బార్బర్ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యములో నాయీ బ్రాహ్మణుల క్రికెట్ టోర్నమెంట్ 10 టీములతో, ఆర్గనైజర్ పెనుగుదురు సంతోష్ సారధ్యములో ఈ క్రింద తెలిపిన తేదీలలో ప్రతి మంగళవారం 4 మ్యాచ్ లు ఉదయం 8-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు నిర్వహించుకొనుటకు మాకు శ్రీ మాకినేని బసవపున్నయ్య స్టేడియం, అజిత్ సింగ్ నగర్, విజయవాడ నందు ఎటువంటి రుసుము లేకుండా పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

1) 07-09-2021

2) 14-09-2021

3) 21-09-2021

4) 28-09-2021

5) 05-10-2021

విజయవాడ నగరపాలక సంస్థ, స్పోర్ట్స్ సెక్షన్ వారి నిబంధనల ప్రకారం మాకినేని బసవపున్నయ్య స్టేడియం ఒక రోజుకి Rs.5,000/- ఫర్ స్పోర్ట్స్ యాక్టివిటీలకు నిర్ణయించడమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ ఆలయాల నాయీ బ్రాహ్మణ బార్బర్ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ వారి అభ్యర్ధన మేరకు రుసుమును రూ.2,000/- ఒక రోజుకి (5 రోజులకు రూ.10,000/-) ఈ ఒక్కసారికి తగ్గించుటకు అనుమతి మంజూరు ఇచ్చుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(Rc.Sports-131379/2021)

19/67- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్యూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు మూడు జటాయు వాహనములను ఉపయోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం ఈ వాహనముల యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ కాల పరిమితి పూర్తి అయినందున అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 6 నెలలు (180 రోజులు) వరకు వినియోగించుటకు అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

క్రమ సంఖ్య	పని వివరములు	అంచనామొత్తము
1	విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్యూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలు తొలగించుటకు 3 నెం. ల జటాయు వాహనములను 6 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు 3 వాహనాలు x 8 గంటలు రోజుకు x 180 రోజులు (నెలకు 30 రోజులు పని దినాలు x 6 నెలలు) x రూ.708/- లు ఒక గంటకు	**30,58,560.00**
	మొత్తము	**30,58,560.00**
	Or say	**30,59,000.00**

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మహాత్మాగాంధీ రోడ్ ఇరుప్రక్కల, కనకదుర్గమ్మ వారధి ఇరుప్రక్కల మరియు బెంజ్ సర్కిల్ స్క్రూ బ్రిడ్జి నుండి రామవరప్పాడు రింగ్ రోడ్ ఇరుప్రక్కల సైడ్ మార్జిన్లలో ఉన్న చెత్త మరియు చిన్న చిన్న మట్టి కుప్పలను తొలగించుటకు 3 సెం. జటాయు వాహనములను 6 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా మొత్తము రూ.30,59,000.00 కి పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు 'e' ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయి సంఘం వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.V1-112969/2021)

20/68- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-08-2021 నుండి ది.31-08-2021వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

ది.06-09-2021 వ తేదీ సోమవారము సాయంత్రం గం.4.00 లకు జరుగు

స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయర్ గారి అనుమతితో

ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

***

21/69- ది.07-08-2021న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/6/34ను చదవడమైనది. అందు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందు గల VBM కాలేజి వారు చెల్లించుచున్న అద్దె పెంపు విషయమై పునః పరిశీలించి తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించినారు.

అందుపై, ఇప్పటివరకు అద్దె స్థిరీకరణ కోసం, షాపులు / Remunerative Enterprises లీజుల కొరకు మరియు Rule-12 of Regulation of Receipts & Expenditure Rules, 1968 of AP Municipal Corporation Act, 1965 ప్రకారము మరియు G.O.Ms.No.56, MA & UD Department, Dt.05-02-2011ను అనుసరించి నిర్ణయించుట జరుగుచున్నది. అందులో వున్న సూచనల ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర, 2) పరిసరములలో అద్దె విలువను అమలు చేయడం మరియు 3) ఇప్పటివరకు వున్న అద్దెపై 33 1/3% పెంపును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది.కానీ, గౌరవ హైకోర్టు వారు ది.16-06-2017న గల W.A.No.676/2017 తీర్పు నందు A.P. Municipalities రూలు-12 (4) (రశీదులు&వ్యయాల నియంత్రణ) నియమాలు, 1968 మునిసిపల్ కార్పొరేషన్స్ కి వర్తించదనిఉత్తర్వులు జారీ చేసినందున సదరు G.O.Ms.No.56 MA & UD Department, Dt.05-02-2011కి ముందు వున్న విధానమును అనుసరించాలి అంటే, పరిసరములలో అద్దె విలువ లేదా ఇప్పటివరకు వున్న అద్దెపై 33 1/3% పెంచి, ఆ రెండింటి విలువలో అత్యధికముగా వున్న అద్దె విలువను పరిగణనలోనికి తీసుకోవలసియున్నది.

ఆ విధముగా తయారుచేయబడిన Calculation Sheet ప్రకారము ఈ క్రింది తెలిపిన వాటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును నెలసరిఅద్దెగా మరియు అమలులో వున్న GSTతో కలిపి చెల్లించవలసియున్నది.

మునుపటి అద్దెపై 33 1/3% పెంచగా వచ్చిన అద్దె (అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-)	రూ.3,08,808/-
సమీపంలో ఉన్న ఆస్తుల అద్దె ఏది ఎక్కువైతే అది (20,184 చదరపు అడుగులు X Rs.19.50)	రూ.3,93,588/-

పై పట్టిక ప్రకారము సమీపంలో ఉన్న ఆస్తుల అద్దె హెచ్చుమొత్తముగా వున్న రూ.3,93,588/-లు + GST 18%గా VBM కాలేజి వారికి నెలసరి అద్దె పెంచుచూ 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.01-11-2020 నుండి 31-10-2023 వరకు లీజును పొడిగించు విషయమై స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-25410/2002 – E.No.357751)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

ది.06-09-2021 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

22/70 – విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ నందు ప్రస్తుతము ఖాళీగా గల షాపు నెం.6, 11, 13 & 7 (SC) లను టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా లీజుకు కేటాయించవలయున్నది. ఇప్పటివరకు షాపులను కేటాయింపు కొరకు A.P.Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 ప్రకారము మరియు G.O.Ms.No.56 MA&UD Department, dt.05-02-2011 నందు నిర్దేశించిన ప్రకారము 1) భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువలో 10% ధర, 2) భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 3) ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపును అద్దెగా నిర్ణయించుట జరుగుచున్నది. కానీ, గౌరవ హై కోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P.Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) మునిసిపల్ కార్పోరేషన్స్ కి వర్తించదని ఉత్తర్వులు జారీ చేసినందున, G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలో అత్యధికముగా ఉన్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసియున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు 25 సంవత్సరములకు పైబడిన కాంప్లెక్స్ ల లోని షాపులు కేటాయింపు సందర్భములో 36 నెలల అద్దెను గుడ్ విల్ అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుటకు తీర్మానించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.17, ది.22-06-2020 ను చదవడమైనది.

కానీ, బ్రహ్మానందరెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణము చేసిన తదుపరి మొదటగా 2002 సంవత్సరము నందు టెండరు-కమ్-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా కేటాయింపు చేయుట జరిగినది. ప్రస్తుతము నగరపాలక సంస్థ నందు పాత కాంప్లెక్స్ ల నందు ఖాళీ షాపులను లీజుకు ఇచ్చుటకు నిర్వహించుచున్న టెండరు-కమ్-బహిరంగ వేలము నందు పాల్గొనుటకు టెండరుదారులు ఆసక్తి చూపక పలు కాంప్లెక్స్ ల నందలి షాపులు ఖాళీగా యుండుట జరుగుచున్నది.

కావున, బ్రహ్మానందరెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ షాపు నందలి షాపు నెం.6, 11 & 13 లను లీజుకు కేటాయించుటకుగాను ప్రస్తుతము సదరు కాంప్లెక్స్ పరిసర ప్రాంతములో కొనసాగుచున్న నెలవారీ అద్దె విలువ ప్రకారము అప్ సెట్ వాల్యూ నిర్ణయిస్తూ మరియు SC క్యాటగిరీకి కేటాయించిన 7వ నెంబరు షాపుకు చదరపు అడుగుకు రూ.2.50 పై.లు ప్రకారము ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనిన విధముగా అద్దె అప్ సెట్ వాల్యూగా నిర్ణయిస్తూ టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా షాపులను లీజుకు కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

వరుస సెం.	షాపు వివరములు	విస్తీర్ణము చ.అ. లలో (ఒక్కింటికి)	ఆఫీసు నిర్ణయించిన నెలసరి అద్దె అప్ సెట్ వాల్యూ రూ.	లీజు కాల పరిమితి
1	2	3	4	5
1)	జనరల్ కేటగిరి – షాపులు సెం.6, 11 & 13	183.75 (18.375' x 10')	6,277/-	3 సం.లు
2)	షెడ్యూల్ కులములకు షాపు సెం.7		460/-	

(Rc.N5-113387/2021 – E.No.899975)

23/71- విజయవాడ నగరములోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్వరాజ్య మైదానము నందు 125 అడుగుల డా.బి.ఆర్.అంబేద్కర్ వారి విగ్రహము ఏర్పాటు చేయు ప్రాజెక్టులో భాగముగా సదరు మైదాన ప్రాంగణము నందు గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములను తరలింపు చర్యలలో భాగముగా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, కృష్ణా జిల్లా వారు ఇరిగేషన్ శాఖ నందలి వివిధ విభాగముల కార్యాలయులు ఏర్పాటు చేసుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో గల కాంప్లెక్స్ ల నందలి ఖాళీ ప్రదేశములను కేటాయించవలసినదిగా సూచించిన దరిమిలా ఇరిగేషన్ డిపార్టుమెంటు లోని వివిధ కార్యాలయములు ఏర్పాటు చేసుకొనుటకు అరండల్ మునిసిపల్ కాంప్లెక్స్ నందు ప్రస్తుతము 3 వ అంతస్తు నందు ఖాళీగా ఉన్న ప్రదేశము నందు కేటాయింపు చేయడమైనది.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37 Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతము నందు చ.అ. నకు రూ.15/-లు నిర్దేశిస్తూ చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు. A.P.Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 ప్రకారము 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలో అత్యధికముగా ఉన్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసియున్నది.

కావున, G.O.Ms.No.37 Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు నిర్దేశించిన ప్రకారము మరియు A.P.Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందు నిర్దేశించిన ప్రకారము సెలవారీ అద్దెను విడి విడిగా ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

Sl. No.	Space allotted to	Extent in sft.	Rent as per G.O. of R & B @ Rs.15/- per Sft. Rs.	Rent as per MA & UD Rules @ Rs.45/- per Sft. Rs.	Possession hand over date
1	Executive Engineer, PIPRMC Division No.5, Vijayawada	1,716 (78 x 22)	25,740/-	77,220/-	01-08-2021
2	Deputy Executive Engineer, PIPRMC Sub-Division No.3, Vijayawada	1,430 (65 x 22)	21,450/-	64,350/-	01-08-2021
3	Superintending Engineer, Pulichintala Project, Vijayawada	1,584 (72 x 22)	23,760/-	71,280/-	01-08-2021
4	Superintending Engineer, Quality Control, Vijayawada.	1,562 (71 x 22)	23,430/-	70,290/-	01-08-2021

కానీ, సదరు లీజుకు ఇచ్చిన ప్రాంగణము చాలా కాలముగా ఖాళీగా ఉన్నందున, ప్రస్తుత అద్దె విలువపై 33 1/3% పెంపుదల సాధ్యము కానందున సదరు భవన పరిసరములలో అద్దె చదరపు అడుగుకు రూ.45/-లు కొనసాగుచున్నందున ఆ ప్రకారము అద్దె నిర్ణయించవలసియున్నది.

అందుపై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, కృష్ణా జిల్లా వారి సూచనల మేరకు ప్రస్తుతము అరండల్ మునిసిపల్ కాంప్లెక్స్ 3వ అంతస్థు నందు ఖాళీగా ఉన్న ప్రాంగణమును పై తెలిపిన విధముగా ఇరిగేషన్ డిపార్టుమెంటు బ్రాంచ్ కార్యాలయములు ఏర్పాటు చేసుకొనుటకు కేటాయిస్తూ ఆఫీసు వారు గైకొనిన చర్యలను ర్యాటిఫై చేయు నిమిత్తము మరియు ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి నుండి ది.01-08-2021 వసూలు చేయవలసిన అద్దెను నిర్ణయించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.N3-113637/2021 – E.No.900778)

24/72- భారత ప్రభుత్వము / ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు కలెక్టర్, కృష్ణా జిల్లా వారలు Covid-19 పరిస్థితిపై సమీక్ష చేయు సందర్భములలో 3వ వేవ్ కు సంబంధించి నివారణా చర్యలు మరియు చికిత్స కొరకు బెడ్లు / ఆక్సిజన్ ఏర్పాట్లు చేయవలసినదిగా సూచించినందున, విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో గల సి.వి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ నందలి ఆడిటోరియం బ్లాక్ (గ్రౌండ్ మరియు మొదటి అంతస్థులు – 17,588.18 చదరపు అడుగులు)ను Covid-19 ట్రీట్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసుకొనుటకు ఒక సంవత్సర కాలమునకు షరతులతో కూడిన లీజుకు యిచ్చుటకుగాను సదరు ప్రాంతములో కొనసాగుచున్న అద్దె మొత్తము మరియు గతములో ఆడిటోరియం బ్లాక్ కు ది.01-07-2017 నుండి గల అద్దె రూ.9,66,367/-లపై 33 1/3% పెంపుదల చేసిన మొత్తములలో, 33 1/3% పెంపుదల చేసిన అద్దె మొత్తము సదరు ప్రాంతములో కొనసాగుచున్న అద్దె మొత్తము కంటే ఎక్కువగా ఉన్నందున, సదరు మొత్తము అనగా నెలకు రూ.12,88,457/-లను అద్దె అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా హాస్పిటల్ మేనేజ్ మెంటు వారలకు కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-112478/2021 – E.No.897832)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.వి.ఆర్.ఆర్.రాజు, బి.కామ్.,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘు ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘు సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది.05-10-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘు సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.06-09-2021 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

ది.06-09-2021 సోమవారం సాయంత్రం గం.4.00 లకు జరిగిన

స్థాయీ సంఘు సమావేశపు తీర్మానములు

1/49	ధృవీకరించడమైనది.
2/50	ఆమోదించడమైనది.
3/51	ఆమోదించడమైనది.
4/52	15/63 వ అంశము కలిపి చదువుకొనుటకు తీర్మానించడమైనది.
5/53	ర్యాటిఫై చేయుచూ, 6 నెలల కాలమునకు ఆమోదించడమైనది.
6/54	ఆమోదించడమైనది.
7/55	ఆమోదించుచూ వి.యం.సి. తరపున కమిటీ నందు సభ్యులను చేర్చవలసినదిగా తీర్మానించడమైనది.
8/56	ఆమోదించడమైనది.
9/57	పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచుట కొరకు వాయిదా వేయడమైనది.
10/58	పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచుట కొరకు వాయిదా వేయడమైనది.
11/59	పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచుట కొరకు వాయిదా వేయడమైనది.
12/60	ఆమోదించడమైనది.

13/61	పరిశీలన నిమిత్తము వాయిదా వేయడమైనది.
14/62	ఆమోదించడమైనది.
15/63	ఆమోదించడమైనది.
16/64	ఆమోదించడమైనది.
17/65	ఆమోదించడమైనది.
18/66	ఆమోదించడమైనది.
19/67	ఆమోదించడమైనది.
20/68	రికార్డు చేయడమైనది.
	Additional Subjects :
21/69	ఆమోదించడమైనది.
22/70	ఆమోదించడమైనది.
23/71	ఆఫీస్ వారి చర్యను ర్యాటిఫై చేస్తూ R&B వారిచే నిర్ణయించిన రేటు ప్రకారము అద్దె వసూలు చేయుటకు ఆమోదించడమైనది.
24/72	ఆమోదించడమైనది.

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 20/68 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2021 నుండి 31-8-2021 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

వ. సెం.	వివరములు	1-8-2021 నాటి ప్రారంభ నిల్వ	ఆదాయము	మొత్తం	ఖర్చులు	31-8-2021 నాటికి అంత్య నిల్వలు
1	జనరల్ ఫండ్స్					
a	జనరల్ ఫండ్స్ (Bank Accounts)	4,78,16,923	**16,02,01,357**	20,80,18,280	**20,00,13,121**	80,05,159
b	పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account)	5,46,54,696	1,14,10,268	6,60,64,964	1,27,05,340	5,33,59,624
2	విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా)	13,60,22,300	7,13,96,921	20,74,19,221	15,28,89,026	5,45,30,195
3	అమృత్ పధకము	5,90,09,084	0	5,90,09,084	2,00,00,000	3,90,09,084
4	14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ)	211,65,94,144	0	211,65,94,144	27,54,722	211,38,39,422
4 a	14 వ ఆర్థిక సంఘము (14th Finance) (Performance Grant - ట్రెజరీ)	13,25,63,038	0	13,25,63,038	0	13,25,63,038
5	15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ)	124,00,00,000	0	124,00,00,000	0	124,00,00,000
6	ఇతర ఫండ్స్					
1	జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout)	4,25,224	0	4,25,224	0	4,25,224
2	జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM)	5,64,825	0	5,64,825	0	5,64,825
3	ఎస్.బి.ఐ.(జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం) హౌసింగ్ లోన్	30,72,180	0	30,72,180	0	30,72,180
4	యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha)	24,05,042	0	24,05,042	0	24,05,042
5	ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY)	1,03,24,133	0	1,03,24,133	0	1,03,24,133
6	రే (RAY)	1,09,40,324	0	1,09,40,324	0	1,09,40,324
7	ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF)	32,58,021	0	32,58,021	0	32,58,021
8	రోడ్డు గ్రాంట్ (Road Grant)	16,927	0	16,927	0	16,927
9	స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం	89,26,832	0	89,26,832	0	89,26,832

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-8-2021 నుండి 31-8-2021 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

వ. నెం.	వివరములు	1-8-2021 నాటి ప్రారంభ నిల్వ	ఆదాయము	మొత్తం	ఖర్చులు	31-8-2021 నాటికి అంత్య నిల్వలు
10	లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం)	24,74,020	0	24,74,020	0	24,74,020
11	జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM)	17,43,867	0	17,43,867	0	17,43,867
12	జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB)	2,20,649	0	2,20,649	0	2,20,649
13	సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack)	31,313	0	31,313	0	31,313
14	ఉడా కాలనీ పనులు (UDA Colony Works)	959	0	959	0	959
15	ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project)	88,12,342	0	88,12,342	0	88,12,342
16	సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds)	1,99,868	0	1,99,868	0	1,99,868
17	కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము	86,26,795	0	86,26,795	0	86,26,795
18	యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani)	37,91,511	2,29,097	40,20,608	0	40,20,608
19	హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR)	5,82,177	0	5,82,177	0	5,82,177
20	బి పి యస్ అక్కౌంట్ (BPS Account)	2,20,516	0	2,20,516	0	2,20,516
21	యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM)	15,87,938	32,02,293	47,90,231	10,59,957	37,30,274
22	స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds)	30,091	0	30,091	0	30,091
23	కృష్ణా పుష్కరం -2016 నిధులు	29,902	0	29,902	0	29,902
24	మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు	32,524	0	32,524	0	32,524
25	షెడ్యూల్ట్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP)	75,165	0	75,165	0	75,165
26	వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు	2,31,17,421	0	2,31,17,421	2,07,45,725	23,71,696
27	ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP)	1,72,670	0	1,72,670	0	1,72,670
28	కాలుష్య నియంత్రణ మండలి (PCB)	2,93,97,798	0	2,93,97,798	0	2,93,97,798

1-8-2021 నుండి 31-8-2021 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక

(3)

వ.నెం.	జమలు	మొత్తం (రూ)
1	పన్నులు	11,20,16,469
2	ఇతర పన్నులు	3,79,13,670
3	వృత్తి పన్ను	1,02,71,218
4	ఇతరములు	7,13,96,921
	మొత్తం	**23,15,98,278**
	ఖర్చులు	

1	కాంట్రాక్టర్లకు చెల్లింపులు	8,70,73,357
2	కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు	49,24,600
3	గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్స్ మరియు కార్పోరేటర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్	4,24,103
4	జీత భత్యములు	87,56,013
5	టెలిఫోన్ / ఇంటర్నెట్ బిల్లులు	4,77,462
6	హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు	1,28,35,447
7	వెహికల్ డిపో "సీ" బిల్లులు	2,88,412
8	ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు	19,00,646
9	హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు	10,37,290
10	హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు	10,36,816
11	వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు	68,930
12	యు సి డి సెక్షన్ "సీ" బిల్లులు	13,668
13	పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు	9,20,882
14	టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు	24,37,476
15	సెక్రటరి సెల్ "సీ" బిల్లులు	39,628
16	అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు	2,80,359
17	ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు	8,65,441
18	సర్కిల్ -3 రెవెన్యూ సెక్షన్ "సీ" బిల్లులు	13,267
19	వార్డు సెక్రటేరియట్స్ సెక్షన్ "సీ" బిల్లులు	3,60,459
20	సీ సెక్షన్ "సీ" బిల్లులు	96,408
21	వాహనముల అద్దె చెల్లింపులు	7,35,864
22	సీనరేజ్ ఛార్జీలు	6,00,000
23	ఇన్ కం టాక్స్ చెల్లింపులు	13,38,453
24	జి ఎస్ టి చెల్లింపులు	11,92,195
25	టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు	39,08,905
26	ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్స్ లో పనిచేయుచున్న పార్ట్ & ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్స్ వేతనములు	9,37,720
27	వాహనముల ఇన్సూరెన్స్ చెల్లింపులు	12,84,391
28	ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి చెల్లింపులు	11,78,118
29	వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు	25,76,231
30	వెహికల్ డిపో స్పేర్ పార్ట్స్ బిల్లులు	54,39,776
31	వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు	4,83,030
32	అల్ ఇండియా మేయర్స్ అసోసియేషన్ వారికి చందా	23,600
33	పోస్టల్ ఛార్జీలు	9,000
34	ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు	1,84,49,263
35	హడ్కో లోన్ చెల్లింపులు	3,80,05,911
	మొత్తము	**20,00,13,121**

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో ఆగస్ట్ 2021 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు

4

వ.నెం.	వివరములు	మొత్తం (రూ)
1	ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు	15,28,89,026

సం./- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

03/09/21
M3